79)శుద్ధవసంతం

ప॥ చిక్కువడ్డపనికి జేసినదే చేత । లెక్కలేనియప్పునకు లేమే కలిమి ॥

చ॥ తగవులేమికెదిరిదహ్నామే తనసొమ్ము । జగడగానికి విరసమే కూడు ।
తెగుదెంపులేమికి దీనగతే దిక్కు । బిగువుగూటికి వట్టిబీరమే తగవు ॥

చ॥ పతిలేనిభూమికి బలవంతుడే రాజు । గతిలేనికూటికి గన్నదే కూడు ।
సతిలేనివానికి జరగినదే యాలు । కుతదీరుటకు రచ్చకొట్టమే యిల్లు ॥

చ॥ యెదురులేమికి దమకేదైన దల పిది । మదమత్తునకు దనమఱపే మాట ।
తుదిపదమునకు జేదోడైన విభవము । పదిలపుశ్రీవేంకటపతియే యెఱుక ॥